క్లుప్తంగా

న్యాయ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకట్రావు



గన్నవరం: వైఎస్సార్ సీపీ న్యాయ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్నవరానికి చెందిన న్యాయవాది తాళపర్తి వెంకట్రావు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి మేచినేని బాబు చేతుల మీదుగా వెంకట్రావు నియామక ప్రతాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి చంద్రశేఖరరావు విజయానికి పనిచేస్తానని తెలిపారు. రామిశెట్టి వెంకటేశ్వరరావు, షేక్ కరిముల్లా, బొమ్మారెడ్డి నరసింహారెడ్డి, కొలుసు పాములు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నున్న(విజయవాడరూరల్): నున్న లంబాడీ బాట రోడ్డులో వైఎస్సార్ సీపీ కార్యకర్త పిన్నిబోయిన కోటేశ్వరావు వైఎస్సార్ సీపీ తరపున చలివేంద్రం ప్రారంభించారు. నున్న గ్రామానికి వచ్చే పరిసర గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఎండలు ముగిసే వరకు చలివేంద్రంలో ప్రజలకు తాగు నీరు అందజేస్తామన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



ఉంగుటూరు: మండలంలో పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. తేలప్రోలులో మండల జేఏసీఎస్ కన్వీనర్ వింత ఆదినారాయణరెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గుర్తులు, క్రమ సఖ్య ఉన్న పత్రాలను అందజేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యేగా వంశీమోహన్‌ను గెలిపించాలని కోరారు. వింత శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లాం దిబోర, రాజారత్నం, భీమవరపు యతేంద్రరామకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.


వివాహిత అదృశ్యం

పెనమలూరు: పోరంకి గ్రామంలో వివాహిత దృశ్యమైన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోరంకి బీజేఆర్‌నగర్‌కు చెందిన రమాదేవి 3 సంవత్సరాల క్రితం బంధువు దిలీప్‌రాజును వివాహం చేసుకుంది. అయితే పోరంకిలో కాపురం ఉంటున్న వీరు గత నెల 30వ తేదీన తగాదా పడటంతో భర్త స్వగ్రామం మంగళగిరి వెళ్లి పోయాడు. కొద్ది గంటల్లోనే రమాదేవి కూడా ఇంటి నుంచి అదృశ్యమైంది. రమాదేవి తల్లి మేరి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు.

అత్తింటి వారిపై కేసు

పెనమలూరు: కట్నం కోసం వేధిస్తున్న అత్తింటి వారిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ.రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. యనమలకుదురు మాదుతిరుపతిరావు నగర్‌కు చెందిన పలగాని చరణి గత 2022 సంవత్సరంలో పలగాని మహేష్‌ను కట్న కానుకలు ఇచ్చి వివాహం చేసుకుంది. పాతపాడు కండ్రిగ వద్ద కాపురం పెట్టారు. అయితే భర్త దురలవాట్లకు బానిసగా మారి అప్పులు చేశాడు. అదనపు కట్నం తీసుకు వస్తేనే కాపురం చేస్తానని భార్యను వేధించసాగాడు. అత్త కనకదుర్గ, మామ సుబ్బయ్యలు కూడా వేధించసాగారు. దీంతో బాధితురాలు పుట్టింటికి వచ్చేసింది. పోలీసులకు అత్తింటివారిపై ఫిర్యాదు చేయగా పరస్పరం విడాకులు తీసుకుకోవటానికి అంగీకరించి కోర్టులో విడాకుల పిటీషన్ వేశారు. అయితే భర్త పుట్టింటికి వచ్చి మరలా భార్యను బెదిరించసాగాడు. కోర్టులో వేసిన విడాకుల పిటీషన్ భర్త అంగీకరించలేదు. దీంతో బాధితురాలు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

అఖండ మెజారిటీ ఇవ్వండి



గన్నవరం రూరల్: మండలంలోని సూరంపల్లిలో శనివారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును, ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గోసాల కోటేశ్వరరావు, నున్న సుబ్రమణ్యం, పామర్తి మాధవరావు, మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబు కుట్రలకు బలికావొద్దు

- వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం
- మంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్



చలివేంద్రపాలెంలో మహిళలతో మాట్లాడుతూ చంద్రబాబు కుయుక్తులను వివరిస్తున్న మంత్రి జోగి రమేష్

కంకిపాడు: చంద్రబాబు కుట్రలకు బలి కావొద్దని, సంక్షేమాన్ని అందించే వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని చలివేంద్రపాలెం, దావులూరు గ్రామాల్లో శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్ సీపీకి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామానికి వచ్చిన మంత్రి జోగి రమేష్‌కు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా హారతులు పట్టి ఆత్మీయంగా ఆదరించారు. అవ్వాతాతలు, దివ్యాంగులు, రైతులను, కూలీలను మంత్రి పలకరించి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ కేవలం అధికారంలోకి రావాలనే కాంక్షతో కుట్రలు, కుయుక్తులను చంద్రబాబు అండ్ కో పన్నుతున్నారని ఆరోపించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని గుర్తు చేశారు. 2014లో డ్వాక్రా రుణాల మాఫీ, రైతు రుణ మాఫీ, నిరుద్యోగభృతి అంటూ ఎన్నో హామీలు ఇచ్చి ప్రజల్ని వంచించటం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. 2019లో ఇచ్చిన హామీలే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ప్రజాభ్యున్నతికి పాటుపడ్డ ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు.

జగన్ మళ్లీ సీఎం అయితేనే..

సీఎం జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పాలన కొనసాగుతుందని స్పష్టంచేశారు. మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి సింహాద్రి చంద్రశేఖరరావుకు, పెనమలూరు అసెంబ్లీ స్థానానికి తనకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయం అందించాలని విజ్ఞప్తిచేశారు. సమస్యల పరిష్కారం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని భరోసా ఇచ్చారు. చలసాని స్మిత గౌతమ్, బిషప్ జాన్ బెన్నీ లింగం, బాకీ బాబు, బొమ్మారెడ్డి శివనాగిరెడ్డి, మాదు వసంతరావు, రామినేని రమాదేవి, పి.రాఘవరావు, నందిపాటి బిందుమాధవి, చాట్ల విజయ్‌బాబు, మేరుగు విజయ చంద్రశేఖర్, సీహెచ్ ఆదర్శకుమార్, బేతపూడి సురేష్, కోనా కిషోర్, దేవిరెడ్డి వెంకటరెడ్డి, కొండా రామిరెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, బొమ్మారెడ్డి వాసురెడ్డి, బాణావత్తు బజారు, కొల్లి శ్రీనివాసరెడ్డి, ఆరుమళ్ల శివశంకర్‌రెడ్డి, అవుతు హరి, గాలంకి వీరయ్య, మసిముక్కు సాంబశివరావు, ఘంటసాల మురళి, చాట్ల నటరాజ్, కొడాలి దిలీప్, అద్దేపల్లి నవీన్, వింతా సాంబిరెడ్డి, బీహెచ్ నాగిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, బీహెచ్ రమేష్‌రెడ్డి, కొండవీటి సుబ్బారావు, కట్టుకోలు ప్రసాద్‌రెడ్డి, తట్టుకూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం

వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీ



గ్రామస్తులతో కలిసి ప్రచారం చేస్తున్న వల్లభనేని వంశీ

హనుమాన్‌జంక్షన్ రూరల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా విప్లవాత్మక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలంలోని శేరినరసన్నపాలెం, కె.సీతారామపురం, పెరికీడు, కానుమోలు, దంటగుంట్ల, కాకులపాడు, లక్ష్మీపురం, రామన్నగూడెం, రంగయ్య అప్పారావు పేట గ్రామాల్లో శనివారం ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు ఆయనకు ఎదురేగి సాదర స్వాగతం పలికారు. తీన్‌మార్ డప్పు వాయిద్యాలు, పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి, పూలవర్షం కురిపిస్తూ వైఎస్సార్ సీపీ అభ్యర్థి వల్లభనేని వంశీకి అపూర్వ స్వాగతం పలికారు. కె.సీతారామపురంలో రైతులు ట్రాక్టర్ల ర్యాలీతోనూ, రామన్నగూడెంలో గంగిరెద్దుల ప్రదర్శనతోనూ ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్‌కు వినూత్నరీతిలో స్వాగతం పలికి అభిమానం చాటుకున్నారు. పెరికీడులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రచార రథంపై నుంచి వంశీతో పాటుగా ఏపీ ఆర్టీసీ చైర్మన్ కనుమూరి సుబ్బరాజు, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ వీధుల్లో పర్యటించారు. ప్రతి వీధిలోనూ మహిళలు మంగళహారతులు పట్టారు. యువత బైక్ ర్యాలీ, మహిళలు నృత్యాలతో వంశీ ప్రచారం ఉత్సవంగా సాగింది. జై జగన్, జై వంశీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శేరినరసన్నపాలెంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావు బావమరిది, సర్పంచ్ అడపా అంజిబాబుతో కలిసి ప్రచారం చేయటం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. వలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతు పలకాలని వల్లభనేని వంశీ కోరారు. సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగటానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ రావాలని చెప్పారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గన్నవరం ఎమ్మెల్యే, మచిలీపట్నం పార్లమెంట్ స్థానాలను అఖండ మెజార్టీతో గెలిపించాలని వంశీ కోరారు. నక్కా గాంధీ, ఆవిర్నేని శేషగిరిరావు, వెలగపల్లి ప్రదీప్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, వైస్ ఎంపీపీ పండు రాణి, సర్పంచ్‌లు అడపా అంజిబాబు, చెన్నుబోయిన వెంకట మహలక్ష్మీ, పల్లపోతు జాన్ ప్రకాష్, కాజా పరమేశ్వర ప్రసాద్, రెడ్డి వీరాంజనేయులు, ఎనికేపల్లి సీతమ్మ, చిన్నాల సత్య గణేష్ బాబు, యర్రంశెట్టి రామాంజనేయులు, పడకల వీర్రాజు, చెన్నుబోయిన వెంకటలక్ష్మి, పడకల కోటేశ్వరరావు, కనుమూరి శివాజీ రాజు, సూరపనేని రాధాకృష్ణామూర్తి, చెన్నుబోయిన శివయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన టీడీపీ నేతలకు కండువా కప్పి స్వాగతిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం కాకులపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. బాపులపాడులోని మహాత్మాగాంధీ నగర్‌కు చెందిన టీడీపీ నాయకులు తోకల నాగరాజు, సయ్యద్ బాజీ, రౌతు సీత, సాంబశివరావులతో పాటుగా 200 మందికి వల్లభనేని వంశీ వైఎస్సార్ సీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, సర్పంచ్ సరిపల్లి కమలాభాయి, పీఏసీఎస్ చైర్మన్ దయాల విజయనాయుడు, పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్‌మూర్తి నేతృత్వంలో పార్టీలో చేరికలు జరిగాయి.

వైఎస్సార్ సీపీకి మద్దతుగా ప్రచారం



గన్నవరం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌రావుకు మద్దతుగా వాడవాడలా ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది. స్థానిక ఇస్లాంపేటలో వైఎస్సార్ సీపీ నేతలు గడప గడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.గౌసాని మాట్లాడుతూ..ముస్లిం మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. ఇప్పుడు ఈ రిజర్వేషన్లను ఎత్తివేస్తామని చెబుతున్న బీజేపీతో టీడీపీ, జనసేనలు చేతులు కలపడం దుర్మార్గమన్నారు. ముస్లింలకు రిజర్వేషన్ కొనసాగిస్తానని చెబుతున్న సీఎం వైఎస్.జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఎస్‌కే కరిముల్లా, మోదుగుమూడి వెంకటేశ్వరరావు, యూసుబ్, ముస్లిం నేతలు పాల్గొన్నారు. బుద్ధవరం పంచాయతీలోని పామర్తినగర్, గౌడపేటలో లోయ పైడేశ్వరరావు, వంశీ పాల్గొన్నారు.

నేడు వంశీమోహన్ ప్రచారం

నున్న(విజయవాడరూరల్): వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఆదివారం నున్న గ్రామంలో జరిగే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాతపాడు గ్రామం, పిమ్మట పి.నైనవరం, అంబాపురం గ్రామాల్లో కూడా వంశీమోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రం తనిఖీ



పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల కేంద్రాన్ని పరిశీలిస్తున్న కేంద్ర పరిశీలకుడు నరహరసింగ్‌బంగార్

పెనమలూరు: పెనమలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పెనమలూరు అసెంబ్లీ పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని (ఫెసిలిటేషన్ సెంటర్) కేంద్ర ఎన్నికల పరిశీలకుడు నరహరసింగ్ బంగార్ శనివారం తనిఖీ చేశారు. ఆయన పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 138, 140, 141, 142, 143, 144 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల పరిశీలకుడు మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఎలా వేయాలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసే వారు కూడా వారికి సమస్య తలెత్తితే వెంటనే ఆర్‌ఓ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉండి పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల పరిశీలకుడు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి డి.రాజు, ఏఆర్‌ఓలు ఎం.వెంకటేశ్వరరావు, పీఎస్‌డీ.ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

105 మందికి ఉపకారవేతనాల పంపిణీ

పెనమలూరు: కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో 105 మంది విద్యార్థులకు శనివారం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కాలేజీలో చదువుతున్న ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు నార్త్‌సౌత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్ గవర్నర్ శంకర్‌గుప్తా 105 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున మొత్తం రూ.26,25,000 లక్షలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ కామినేని అచ్యుతబాబు, లయన్ ఎర్రమశెట్టి శ్రీనివారావు, లయన్ సూరపనేని రత్నం, డీన్ బావినేని పాండురంగారావు, హెచ్‌ఓడీ డాక్టర్ సీహెచ్.బేబీరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వానికి మద్దతు తెలపండి



ప్రసాదంపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

రామవరప్పాడు: సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వానికే ప్రజా మద్దతు ఉందని ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు పేర్కొన్నారు. విజయవాడరూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాల్లో శనివారం వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ విజయవాన్ని కాంక్షిస్తూ ఆయా గ్రామాల్లోని నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రసాదంపాడులో ఎంపీపీ, జెడ్పీటీసీ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులతో కలిసి ఇంటింటికీ పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్‌కు అఖండ మెజారిటీ చేకూర్చాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చెన్ను కమల్‌రాజు, యూత్ నాయకులు పిన్నిబోయిన రవికుమార్, ఎంపీటీసీ పైలా లక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

నేడు జోగి రమేష్ పోరంకిలో పర్యటన

పెనమలూరు: పోరంకి గ్రామంలో ఆదివారం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి, మంత్రి జోగి రమేష్ ఎన్నికల ప్రచారం చేస్తారు. ఆయన ఉదయం 7 గంటల నుంచి గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి కూడా పోరంకిలోనే ఎన్నికల ప్రచారం చేస్తారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని నేతలు కోరారు.

వైఎస్సార్ సీపీతోనే ప్రజల సంక్షేమం



కంకిపాడులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న చిరంజీవి, సర్పంచ్ రమణ, తదితరులు

కంకిపాడు: వైఎస్సార్ సీపీతోనే ప్రజా సంక్షేమం ముడిపడి ఉందని జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి అన్నారు. కంకిపాడులో వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి బ్యాలెట్ నమూనా పత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. చిరంజీవి మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి సింహాద్రి చంద్రశేఖరరావును, పెనమలూరు అసెంబ్లీ స్థానానికి మంత్రి జోగి రమేష్‌ను గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంక్షేమం అన్ని వర్గాలకూ అందుతుందని, టీడీపీ, మిత్ర కూటమి చెప్పే భూటకపు మాటలను నమ్మొద్దని హితవుపలికారు. సర్పంచ్ బాకీ రమణ, సీహెచ్‌సీ చైర్మన్ మేదండ్రావు కుటుంబరావు, వార్డు సభ్యులు రవి, చిట్టూరి కోటయ్యబాబు, ఏఎంసీ డైరెక్టర్ తాళ్లూరి మరియబాబు, నాయకులు కంకిపాటి రమేష్, బాకీ రాజు, బాకీ చంటి, తదితరులు పాల్గొన్నారు. ఈడుపుగల్లు బీసీ కాలనీలో వైఎస్సార్ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నేత వీరమాచనేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంను చూపుతూ ఓటర్లను చైతన్యపరిచారు. ఎంపీటీసీలు బూరగ బాలాజీ, షేక్ అమీనాబి, అగ్రిబోర్డు డైరెక్టర్ నకరికంటి శేఖర్, వార్డుసభ్యులు నాగదేశి బాలకృష్ణ, జి.ఝాన్సీరాణి, మాదు హరిష్, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హోం ఓటింగ్



పోరంకిలో హోం ఓటు వేస్తున్న ఓటరు

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గంలో మూడవ రోజు హోం ఓటింగ్ ప్రక్రియ శనివారం కొనసాగింది. పెనమలూరు నియోజకవర్గంలో మొత్తం హోం ఓటర్లు 374 మంది ఉన్నారు. 85 సంవత్సరాలు వయస్సు పైబడినవారితో పాటు, 40 శాతానికి పైగా అంగవైకల్యం పొందిన వారు హోం ఓటర్లకు అర్హులు. వీరి నుంచి ముందుగానే అధికారులు దరఖాస్తులు స్వీకరించి హోం ఓటర్లుగా అనుమతించారు. గురువారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభించారు. ఆరు టీమ్‌లు హోం ఓటింగ్‌లో పాల్గొంటున్నాయి. గురువారం 78 మంది, శుక్రవారం 12 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక శనివారం 105 మంది ఓటు వేశారు. అధికారులు ఓటరు ఇళ్లకు వెళ్లి ఓటు వేయటానికి అవకాశం కల్పించారు. శనివారం ఓటు వేసిన వారిలో 85 సంవత్సరాలు పైబడిన వారు 75 మంది, అంగవైకల్యం కలిగిన వారు 30 మంది చొప్పున ఉన్నారని ఏఆర్‌ఓ వెంకటేశ్వరరావు తెలిపారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం



యనమలకుదురులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు అష్రఫ్, నరేష్‌కుమార్

పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేస్తున్నారు. గ్రామంలో శనివారం మైనార్టీ నాయకుడు అష్రఫ్, రాష్ట్ర బీసీ సంఘ కార్యదర్శి కోసూరి నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో వడ్డెరకాలనీ, పోలీస్‌కాలనీ, హోసన్న మందిరం ప్రాంతాల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో జగనన్నను గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. ప్రజలకు మంచి చేసిన జగన్‌కు ప్రజలు తోడుగా ఉండాలని కోరారు. ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెలే అభ్యర్థి జోగి రమేష్‌కు ఫ్యాన్‌గుర్తు పై ఓట్లు వేసి ఘన విజయం చేకూర్చి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో లంకా కోటేశ్వరరావు, సలీం, గుమ్మడి నాగరాజు, లతీఫ్, కరీం, మోబిన్, మున్నా, శ్రీనివారావు, హుస్సేన్ పలువురు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఓటింగ్ వివరాలు తెలుసుకుంటున్న కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం ప్రాశాంతగా జరిగిందని ఎన్నికల రిటరినింగ్ అధికారి డి.రాజు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1,782 ఉన్నాయి. ఈ ఓట్లు సద్వినియోగం చేసుకోవటానికి పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీంగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. దీనికి గాను ఆరు పోలీంగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొదటి రోజు ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సూక్ష్మ పరిశీలకులు మొత్తం 544 మందికి ఓటు వేయటానికి కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అనుమతులు ఇచ్చారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. 544 మందిలో 488 మంది తమ ఓటకు హక్కు వినియోగించుకున్నారు. ఆదివారం ఇతర పోలీంగ్ సిబ్బంది 819 మంది తమ ఓటు వేయాల్సి ఉంది. మూడవ రోజు సోమవారం అత్యవసర సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు, పోలీసులు, ఇతర ఉద్యోగులు 419 మంది ఓట్లు వేయటానికి ఏర్పాట్లు చేశారు. ఓటు వేయటానికి వచ్చే వారు పూర్తి వివరాలు తెలుసుకొని తమ ఓటు వేయాలని ఆర్‌ఓ సూచించారు. సందేహాలు ఉంటే ముందుగానే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, సర్పంచి లింగాల భాస్కరరావుతో పాటు టీడీపీ నేతలు పరిశీలించారు.

ముస్లిం మైనార్టీల ద్రోహులు బాబు, పవన్



సయ్యద్ నూరుద్దీన్

రామవరప్పాడు: ముస్లిం, మైనార్టీల ద్రోహులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లని, ఎన్నికల సమయంలోనే వీరికి ముస్లింలపైన ప్రేమ పుట్టుకొస్తుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ నూరుద్దీన్ విమర్శించారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడులోని మైనార్టీ సెల్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. నూరుద్దీన్ మాట్లాడుతూ 3 సార్లు ముఖ్యమంత్రిగా పని చేసి 40 ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబుకు, బీజేపీని ఎదిరించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ బీజేపీతో చట్టాపట్టా లేసుకుని తిరుగుతూ ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కొనసాగిస్తామని భరోసానిస్తూ, ముస్లింలకు వ్యతిరేకంగా ఉన్న సీఏఏ, ఎన్ఆర్‌సీ చట్టాలను పూర్తిగా వ్యతిరేకిస్తానని హామీ ఇవ్వడం పట్ల ముస్లింల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. ఇవేవి పట్టని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముస్లింలపై దొంగ ప్రేమ నటించడం ముస్లిం సోదరులందరికీ తెలుసునన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని ఓట్ల ద్వారా తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.